ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

సంగారెడ్డి 5 మెదక్
గురువారం 29 ఫిబ్రవరి 2024
జిల్లాల వార్తలు

అట్టహాసంగా అక్షయపాత్ర వార్షికోత్సవం

● హాజరైన సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ





కందిలోని అక్షయపాత్ర వంటశాలలో కూరగాయలను శుభ్రం చేసే యంత్రాలను పరిశీలిస్తున్న సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, బహుమతులు గెలుచుకున్న విద్యార్థులతో జస్టిస్ ఎన్వీ రమణ

కంది, ఫిబ్రవరి 28 : అక్షయపాత్ర 15వ వార్షికోత్సవాల్లో భాగంగా సంగారెడ్డి జిల్లా కంది పరిధిలో ఉన్న అక్షయపాత్ర వంటశాల వద్ద బుధవారం నరిష్ ద చేంజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇక్కడి వంటశాలలో రెండు ఆటోమెటెడ్ యంత్రాలను ప్రారంభించి, వంటలు వండే, కూరగాయలు కడిగే యంత్రాలను పరిశీలించి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జస్టిస్ ఎన్వీ రమణ అక్షయపాత్ర ఫౌండేషన్ సేవలు అభినందనీయం అన్నారు. విద్యార్థుల్ని శక్తిమంతులుగా తయారు చేయడానికి పౌష్టికాహారం తప్పనిసరి అన్నారు. ఏ విద్యార్థి కూడా ఆకలితో బాధపడొద్దనే లక్ష్యంతో అక్షయపాత్ర భోజనం అందిస్తుందని వెల్లడించారు. ఎందరో పేద విద్యార్థులకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందిస్తున్న అక్షయపాత్రకు దాతలు సహకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాల్లో వివిధ విభాగాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు జస్టిస్ ఎన్వీ రమణ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అక్షయపాత్ర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మధు పండిత దాస, ప్రాంతీయ అధ్యక్షుడు సత్య గౌర చంద్రదాస, వివిధ సంస్థలకు చెందిన దాతలు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

మెదక్ కలెక్టర్ రాజర్షిషా బదిలీ

కొత్త కలెక్టర్‌గా రాహుల్ రాజ్ నియామకం




బదిలీ అయిన రాజర్షిషా, కొత్త కలెక్టర్ రాహుల్‌రాజ్

మెదక్ అర్బన్, ఫిబ్రవరి 28 : మెదక్ కలెక్టర్ రాజర్షిషా ఆదిలాబాద్ కలెక్టర్‌గా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఆదిలాబాద్ కలెక్టర్ రాహుల్‌రాజ్‌ను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి బుధవారం ఉత్తర్వులను జారీ చేశారు. 2017 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ రాజర్షిషా గత ఏడాది జనవరి 31న జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. మెదక్ జిల్లాలో పాలనను గాడిలో పెట్టడంతోపాటు అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించి, ఓటింగ్ శాతంలో మెదక్‌ను రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిపి కలెక్టర్ ప్రజల మన్ననలను పొందారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆరోపణలకు తావులేకుండా యంత్రాంగాన్ని ముందుకు నడిపించారు. జిల్లాలో స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా సాగేలా చర్యలు తీసుకున్నారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు తగు సూచనలు చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బ్యాంక్ లింకేజీ రుణాల పంపిణీలో వందశాతం పూర్తి చేసి మెదక్ జిల్లాను రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేశారు. ఆయన వచ్చిన 13 నెలల్లోనే జిల్లా పాలనలో తనదైన ముద్ర వేశారు.

తొలిరోజు ప్రశాంతం

● ఇంటర్ పరీక్షలు ప్రారంభం ● మెదక్ జిల్లాలో 94.14 శాతం, సంగారెడ్డి 95.78 శాతం హాజరు



సంగారెడ్డిలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్ క్రాంతి



మెదక్‌లో పరీక్షల తీరును పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ రమేష్

మెదక్ అర్బన్/సంగారెడ్డి అర్బన్, ఫిబ్రవరి 28: ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. తొలి రోజు ఇంటర్ మొదటి సంవత్సరం (తెలుగు, హిందీ, ఉర్దూ, అరబిక్, సంస్కృతం) పరీక్ష ప్రశాంతంగా జరిగింది. నిమిషం నిబంధనల అమలులో ఉండడంతో విద్యార్థులు ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. గంట ముందుగాను కేంద్రంలోకి అనుమతించారు. విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి లోనికి పంపించారు.

సంగారెడ్డిలో కలెక్టర్ క్రాంతి పరీక్ష కేంద్రాల తనిఖీ

సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 52 పరీక్షా కేంద్రాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష కొనసాగింది. 18,780 మంది విద్యార్థులకు 17,988 మంది హాజరుకాగా, 792 మంది గైర్హాజరయ్యారు. 95.78 హాజరు శాతం నమోదైందని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి(డీఐఈవో)గోవిందరామ్ తెలిపారు. సంగారెడ్డిలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, శ్రీతేజ జూనియర్ కళాశాలలోని పరీక్షా కేంద్రాలను కలెక్టర్ వల్లూరు క్రాంతి తనిఖీ చేశారు. పరీక్ష నిర్వహణను పరిశీలించి పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. సంగారెడ్డిలోని ప్రభుత్వ బాలుర, బాలికల జూనియర్ కళాశాలతో పాటు శ్రీతేజ జూనియర్ కళాశాల కేంద్రాలను డీఐఈవో ఆర్.గోవిందరామ్ తనిఖీ చేసి, పలు సూచనలు చేశారు.

మెదక్‌లో పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

మెదక్ జిల్లాలో నిఘా నేత్రాల మధ్య ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు కొనసాగాయి. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు. సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసివేయించారు. మెదక్ జిల్లావ్యాప్తంగా 30 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షకు 7,055 మంది విద్యార్థులకు గానూ 6,642 మంది పరీక్ష రాయగా, 413 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఇంటర్ నోడల్ అధికారి సత్యనారాయణ తెలిపారు. 94.14 హాజరు శాతం నమోదైంది. మెదక్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల కళాశాల కేంద్రాలను అదనపు కలెక్టర్ రమేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.




సంగారెడ్డిలోని సెయింట్ ఆంథోనీస్ కేంద్రం వద్ద విద్యార్థుల సందడి, మెదక్‌లో విద్యార్థులను తనిఖీ చేసి పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తున్న సిబ్బంది



మాసాయిపేటలో ఫార్మా విలేజీకి స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు (ఫైల్)

ఆదిలోనే హంసపాదు

ఫార్మా విలేజీల ఏర్పాటుకు గ్రామీణుల వ్యతిరేకత

● స్థలాన్వేషణకు వెళ్లిన అధికారులకు రైతుల అభ్యంతరాలు
● అసైన్డ్ భూముల్లో కంపెనీల ఏర్పాటుకు ససేమిరా

మెదక్, ఫిబ్రవరి 28 : ఫార్మా కంపెనీలను పల్లెల్లో నెలకొల్పడం వల్ల తమ మనుగడ ప్రశ్నార్థకమవుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫార్మా కంపెనీల కేంద్రమైన జీనోమ్ వ్యాలీ-2 విస్తరణలో భాగంగా మెదక్‌తో పాటు మరో రెండు జిల్లాల్లో గ్రీన్‌ఫీల్డ్ ఫార్మా క్లస్టర్లను ఏర్పాటు చేయనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి 21వ బయో ఆసియా సదస్సులో ప్రకటించారు. వెయ్యి నుంచి మూడు వేల ఎకరాలకు ఒక ఫార్మా విలేజ్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఔటర్ రింగ్‌రోడ్డు, హైవేలకు దగ్గరలో ఉండే గ్రామాలకు ప్రాధాన్యతనిస్తున్నారు. పారిశ్రామిక అభివృద్ధి ఒకే చోట కేంద్రీకృతం కాకుండా గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాలనే లక్ష్యంతో ఇప్పటికే ఫార్మా విలేజీల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభించామని తెలిపారు. అయితే, ఈ ఫార్మా విలేజీల ఏర్పాటుకు ఆదిలోనే హంసపాదు ఎదురైంది. అసైన్డ్ భూములను ఫార్మా కంపెనీల కోసం కేటాయిస్తారని ఆయా గ్రామాల్లో రైతుల్లో వ్యతిరేకత వ్యక్తమవుతున్నది.

ప్రభుత్వ భూముల్లోనే గ్రీన్‌ఫీల్డ్ ఫార్మా క్లస్టర్లు

యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయనే ఉద్దేశంతో వెనకబడ్డ ప్రాంతమైన మెదక్ జిల్లాలో ఫ్యాక్టరీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పలు శాఖలకు చెందిన అధికారులు మాసాయిపేట మండలంలోని రామాంతాపూర్, హకీంపేట, అచ్చంపేట గ్రామాల్లో పర్యటించి స్థలాన్వేషణ జరుపుతుండగా అక్కడికి చేరుకున్న రైతులు అభ్యంతరం వ్యక్తం చేశారు. వ్యవసాయానికి అనువైన భూములను మందుల కంపెనీలకు అప్పగించవద్దని అధికారులను వేడుకున్నారు. గ్రీన్‌ఫీల్డ్ ఫార్మా క్లస్టర్లను ప్రభుత్వ భూముల్లోనే ఏర్పాటు చేస్తామని అధికారులు హామీ ఇస్తున్నా రైతులు ససేమిరా అంటున్నారు. దశాబ్దాలుగా పంట సాగు చేస్తున్న అసైన్డ్ భూములను సేకరించవద్దని విజ్ఞప్తి చేస్తున్నారు. చేగుంట మండలంలోని బోనాల గ్రామవాసులు తాము ఇప్పుడిప్పుడే గ్రామాన్ని వృద్ధి చేసుకుంటున్నామని, ప్రకృతికి హాని కలిగించే డ్రగ్స్ కంపెనీలను పల్లెల్లో పంట పొలాల నడుమ నెలకొల్పవద్దని కోరుతున్నారు. అయితే ప్రజల జీవనానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా పరిశ్రమలు స్థాపిస్తామని అధికారులు రైతులకు నచ్చజెపుతున్నారు. జిల్లాలో ఇప్పటికే పలు ఫార్మా కంపెనీలను తరలించాలని గతంలో ఆందోళనలు జరిగాయి. ఈ నేపథ్యంలో ఫార్మా విలేజీల ఏర్పాటు ప్రశ్నార్థకంగా మారనున్నది.

ఫార్మా విలేజ్ స్థాపనకు అనువుగా భూసేకరణ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన గ్రీన్‌ఫీల్డ్ ఫార్మా క్లస్టర్లు నెలకొల్పడానికి అనువైన స్థలం అన్వేషించాలని ఆర్డీవోలకు సూచించాం. తూప్రాన్ డివిజన్‌లో కొన్ని గ్రామాల్లో రైతుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. హల్దీ ప్రాజెక్ట్ పరీవాహక ప్రాంత రైతులు వారిస్తున్నారు. భవిష్యత్తులో ప్రాజెక్టుకు ఏవైనా ఇబ్బందులు తలెత్తుతాయా అని అధికారులతో చర్చించాం. అసైన్డ్ భూములైనప్పటికీ పంట సేద్యం చేస్తున్నందున, ప్రభుత్వం తరపున పరిహారం చెల్లిస్తామని సూచించాం. అదే విధంగా హైవే కనెక్టివిటీ ఉన్న గ్రామాల్లో పర్యటించి భూసేకరణ జరపాలని అధికారులకు ఆదేశాలిచ్చాం.

- వెంకటేశ్వర్లు, మెదక్ అదనపు కలెక్టర్



ఖేడ్ కింగ్

నెరవేరిన చిరకాలవాంఛ
సన్మానించిన ఎమ్మెల్యే, మాజీ ఎంపీ, కాంగ్రెస్ నేతలు

● మున్సిపల్ చైర్మన్‌గా ఆనంద్ స్వరూప్ షెట్కార్

నారాయణఖేడ్, ఫిబ్రవరి 28 : నారాయణఖేడ్ గ్రామ పంచాయతీగా ఉన్న కాలంలో సర్పంచ్‌గా, మున్సిపాలిటీగా ఏర్పడిన అనంతరం చైర్మన్‌గా అవకాశాలు దక్కించుకోవాలని ఆయన చేసిన ప్రయత్నాలు చివరికి ఫలించాయి. నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్‌గా పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది ఆనంద్ స్వరూప్ షెట్కార్‌కు ఎన్నికయ్యారు. నాలుగేళ్ల క్రితం కాంగ్రెస్‌కు స్పష్టమైన మెజార్టీ వచ్చినప్పటికీ, ఎక్స్‌అఫీషియో సభ్యులతో బీఆర్ఎస్ బల్దియా పీఠం దక్కించుకున్నది. ఇటీవల బల్దియాలో అవిశ్వాసం తీర్మానం ప్రవేశపెట్టి నెగ్గారు. ఆనంద్ స్వరూప్ షెట్కార్ మార్గం సుగమమం చేసుకుని తన చిరకాల కోరికను నెరవేర్చుకున్నారు. బుధవారం నారాయణఖేడ్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆనంద్ స్వరూప్ షెట్కార్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్‌గా దారం శంకర్‌గుప్తా అవకాశం దక్కింది. స్థానిక ఎమ్మెల్యే సంజీవరెడ్డి, మాజీ ఎంపీ సురేష్ షెట్కార్, డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, టీపీసీసీ సభ్యులు శ్రీనివాస్, శంకరయ్యస్వామి, మాజీ సర్పంచు అప్పారావుషెట్కార్, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు నూతనంగా ఎన్నికైన చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్, వైస్ చైర్మన్ దారం శంకర్‌గుప్తా, కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు.

ఖేడ్‌లో కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీ

నారాయణఖేడ్ మున్సిపాలిటీ హస్తగతం కావడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బుధవారం మున్సిపల్ కార్యాలయం నుంచి పట్టణ పురవీధుల గుండా భారీ విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి, నూతన మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్, వైస్ చైర్మన్ దారం శంకర్‌గుప్తలతోపాటు కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున బాణసంచాను కాల్చారు. అంబేడ్కర్ విగ్రహానికి చైర్మన్, వైస్ చైర్మన్ పూలమాల వేసి నివాళులర్పించారు.



నారాయణఖేడ్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్

రాష్ట్రం నుంచి ఢిల్లీకి సూట్‌కేసులు



మాట్లాడుతున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

● హైదరాబాద్‌లో రాహుల్‌గాంధీ ముఠా వసూళ్లు
● ఎన్నికలకు డబ్బు సమకూర్చుకునే పనిలోనే కాంగ్రెస్
● అధికారంలోకి వచ్చి 90 రోజులైనా ప్రజల బాగోగులను వదిలేసిన సర్కారు
● ప్రాజెక్టులపై ఆరోపణలు చేస్తూ కాలం వృథా
● మోదీ నేతృత్వంలో సమర్థవంతమైన పాలన
● కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

జహీరాబాద్, ఫిబ్రవరి 28 : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ముఠా హైదరాబాద్‌లో వసూళ్లకు తెగబడుతున్నారని జహీరాబాద్ పట్టణంలో బుధవారం రాత్రి నిర్వహించిన బీజేపీ విజయసంకల్ప యాత్రలో కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఘాటైన విమర్శలు చేశారు. ఎన్నికల కోసం డబ్బును సమకూర్చుకునే పనుల్లోనే కాంగ్రెస్ ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అవినీతి, అక్రమాలకు తెరలేపుతూ ఢిల్లీకి సూట్‌కేస్‌లను పంపిస్తుందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు రెండు రెండేనని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 90 రోజులు కావస్తున్నా ప్రజలకు ఏం కావాలి, ఏం చేస్తే బాగుంటుంది అనేనే విషయాలను పక్కనబెట్టి కాళేశ్వరం, సుందిళ్ల, మేడిగడ్డ తదితర ప్రాజెక్టులపై విమర్శలు, ప్రతి విమర్శలు, ఆరోపణలు చేస్తూ కాలం వృథా చేస్తున్నారని మండిపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోనే ప్రజలకు అవినీతిరహిత, సమర్థవంతమైన పాలన అందుతుందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. గడిచిన పదేళ్లలో ఏళ్లలో బీజేపీ హయాంలో సుస్థిరమైన పాలనను అందించామన్నారు. ప్రజలు మళ్లీ ప్రధానమంత్రి మోదీ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని, ప్రజాదరణ తీరును చూస్తే మరోమారు మోదీ ప్రధానమంత్రి అవడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్‌పట్ల ప్రజల్లో నమ్మకం కొరవడిందని, పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీ దేశవ్యాప్తంగా 40 సీట్లను కూడా సాధించడం కష్టమేనన్నారు. బీఆర్ఎస్‌కు ఓటేస్తే ప్రజలకు లాభంలేదని, తెలంగాణలో బీఆర్ఎస్ అవసరమే లేదన్నారు. రైతాంగ, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతిని, నిరుపేదల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు. విధానపరమైన, సాహసోపేతమైన నిర్ణయాలతో సమర్థవంతమైన పాలన అందాలంటే నరేంద్రమోదీకే సాధ్యమవుతుందన్నారు. ట్రిబుల్ తలాక్ చట్టాని రద్దుచేసి ఎందరో ముస్లిం మహిళల జీవితాలను మోదీ కాపాడరని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరిఅంజిరెడ్డి, నాయకులు జైపాల్‌రెడ్డి, ఆలే భాస్కర్, బద్దం మైపాల్‌రెడ్డి, నౌబాద్ జగన్, రవికుమార్, కులకర్ణి, అమర్‌సింగ్, బాల్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, మల్లికార్జున్, రాజశేఖర్‌రెడ్డి, సుధీర్‌బండారీ, అరుణాకౌలాస్, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేతకీలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పూజలు

ఝరాసంగం, ఫిబ్రవరి 28 : కేతకీ సంగమేశ్వరస్వామి ఆలయంలో కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదామంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల మధ్య పూర్ణకుంభంతో ఆయనకు స్వాగతం పలికారు. ఆలయంలోని స్వామి వారికి ఆయన అభిషేకాన్ని నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు, స్థానిక బీజేపీ నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం కిషన్‌రెడ్డికి ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆయన వెంట బర్దీపూర్ ఆశ్రమ బావి పీఠాధిపతి సిద్ధయ్యస్వామి, కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి, నాయకులు జైపాల్‌రెడ్డి, పైడి ఎల్లారెడ్డి, రాణిరుద్రమ్మ, ఆలే భాస్కర్, మల్లికార్జున్ పాటిల్ తదితరులు ఉన్నారు.



జహీరాబాద్ పట్టణంలో నిర్వహించిన విజయ సంకల్ప యాత్ర

పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధం కావాలి

● అధికారులంతా 24 గంటలు అందుబాటులో ఉండాలి
● జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కరించండి
● నేర సమీక్షా సమావేశంలో సంగారెడ్డి ఎస్పీ రూపేష్



సమావేశంలో పాల్గొన్న పోలీసు అధికారులు



మాట్లాడుతున్న ఎస్పీ రూపేష్

సంగారెడ్డి క్రైమ్, ఫిబ్రవరి 28 : రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా పోలీసు అధికారులంతా సిద్ధంగా ఉండాలని సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఆదేశించారు. సంగారెడ్డిలోని జడ్పీ సమావేశ మందిరంలో బుధవారం జిల్లా నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా అధికారులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని సూచించారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన నాటి నుంచి ఎన్నికల కమిషన్ ఆధీనంలో విధులు నిర్వహించాల్సి వుంటుందన్నారు. విధి నిర్వహణలో అలసత్వం చూపరాదని, పోలీసు అధికారులు, సిబ్బంది ఎన్నికల నియమావళిని తెలుసుకొని నడుచుకోవాలని ఆదేశించారు. గత ఎన్నికల్లో జరిగిన లోపాలను అధిగమించి, పకడ్బందీగా నిర్వహించేనందుకు అధికారులు కృషి చేయాలన్నారు. అంతరాష్ట్ర చెక్‌పోస్టు, ఇతర జిల్లాలతో సరిహద్దు చెక్‌పోస్టులతో పాటు ఎస్‌హెచ్‌వోలు తమ ప్రాంతాలలో ముమ్మరంగా తనిఖీలు చేపట్టి ఎలాంటి అక్రమ రవాణాకు తావు లేకుండా చూడాలని సూచించారు. వివిధ పోలీసుస్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేసి నేరస్థులను న్యాయస్థానం ముందు హాజరుపర్చాలని ఎస్పీ ఆదేశించారు. అదృశ్యమైన వారి కేసులపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు.. ప్రతి కేసులో ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. వచ్చేనెల 9వ తేదీన జరుగనున్న జాతీయ లోక్ అదాలత్‌లో వీలైనన్ని ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని గ్రామాలు, పట్టణాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొనేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ సంజీవరావు, సంగారెడ్డి, నారాయణఖేడ్, పటాన్‌చెరు డీఎస్పీలు సత్తయ్యగౌడ్, వెంకట్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ రమేష్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ భాస్కర్, ఎన్నికల విభాగం ఇన్‌స్పెక్టర్ విజయకృష్ణ, సీఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ టైలర్స్ డే

చేగుంట, ఫిబ్రవరి 28: చేగుంటలో బుధవారం అంతర్జాతీయ టైలర్స్ డేను టైలర్ అసోసియేషన్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ నుంచి గాంధీ చౌరస్తా వరకు ర్యాలీ తీశారు. మెదక్ రోడ్డు వద్ద జెండాను ఎగురవేశారు. కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఎంపీపీ మాసుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, టైలర్ అసోసియేషన్ సభ్యులు భోగరాజు, ముత్యాలు, వేణు, శ్రీను, సాయిబాబా, రవి, నర్సింహులు పాల్గొన్నారు.

రేణుకా ఎల్లమ్మ ఆలయంలో చోరీ


వివరాలు సేకరిస్తున్న పోలీసులు

మాసాయిపేట, ఫిబ్రవరి 28: మండల కేంద్రమైన మాసాయిపేటలోని రేణుకా ఎల్లమ్మ ఆలయంలో బుధవారం తెల్లవారుజామున చోరీ జరిగింది. ఆలయంలోని అమ్మవారి రెండున్నర కిలోల వెండి కిరీటం, వెండి ఆభరణాలు, అమ్మవారి ముక్కు పుడకతో సహా ఆలయంలో బిగించిన సీసీ కెమెరాల పరికరాలు సైతం దొంగలు ఎత్తుకెళ్లినట్లు గౌడ సంఘం నాయకులు సత్యగౌడ్, సిద్ధిరాములుగౌడ్, లక్ష్మణ్‌గౌడ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనా స్థలాన్ని తూప్రాన్ డీఎస్పీ వెంకటరెడ్డి, రామాయంపేట సీఐ వెంకటేష్ సందర్శించారు. చేగుంట ఎస్ఐ బాలరాజు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వరి సాగులో రైతులు సస్యరక్షణ చేపట్టాలి: శివప్రసాద్


చిన్నకోడూరు మండలం చంద్లాపూర్‌లో ఆన్‌లైన్‌లో నమోదైన క్రాప్ బుకింగ్ వివరాలను పరిశీలిస్తున్న డీఏవో శివ ప్రసాద్

చిన్నకోడూరు, ఫిబ్రవరి 28: వరి సాగులో రైతులు సస్యరక్షణ చర్యలు చేపడితే అధిక దిగుబడి పొందవచ్చని జిల్లా వ్యవసాయశాఖ అధికారి శివప్రసాద్ అన్నారు. బుధవారం చిన్నకోడూరు మండలం చంద్లాపూర్‌లో రైతులు సాగుచేసిన వరి పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి మాట్లాడారు. జిల్లాలో ఎక్కడా యూరియా కొరత లేదని, సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని తెలిపారు. అనంతరం రైతులకు పలు సూచనలు చేశారు. కాండం తొలిచే పురుగును గమనించడానికి దీపపు ఎర, సోలార్ దీపపు ఎర, లింగాకర్షక బుట్టలను అమర్చుకొని రెక్కల పురుగుపై నిఘా పెట్టాలన్నారు. పిలక దశలో ఎకరాకు మూడు లింగాకర్షక బుట్టలు పెట్టి అందులో వారానికి బుట్టకు 25 నుంచి 30 పురుగులు పడినప్పుడు తప్పనిసరిగా సస్యరక్షణ చేపట్టాలని సూచించారు. ఏవో జయంత్ కుమార్, ఏఈవోలు ప్రవీణ్, జమీల్, రైతులు పాల్గొన్నారు.

దుబ్బాకలో ఘనంగా ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు


కేసీఆర్ పాఠశాలలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పిస్తున్న దయాకర్

దుబ్బాక, ఫిబ్రవరి 28: సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఆర్థిక అక్షరాస్యత సలహాదారుడు దయాకర్ అన్నారు. బుధవారం దుబ్బాకలోని కేసీఆర్ పాఠశాలలో ఆర్బీఐ ఆదేశాల మేరకు 2024 ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను పురస్కరించుకుని వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు చిన్నమొత్తాల పొదుపు, సైబర్ నేరాలపై, బ్యాంకింగ్ సేవలపై అవగాహన కల్పించారు. దుబ్బాక డీసీసీబీ సూపర్‌వైజర్ అశోక్‌శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రేపే బ్రహ్మాండమైన విడుదల




సుదర్శన్ 35 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
8.00,11.15,2.30,6.00,9.30
దేవి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00,11.15,2.30,6.00
ఈశ్వర్ 70 - అత్తాపూర్ 8.00,11.00,2.30,6.00,9.00
సంగీత 70 - ఆర్.సి.పురం 8.00,11.00,2.30,6.00,9.00
శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 8.00,11.30,2.30
శివశక్తి 70 ఎ/సి - కాప్రా 11.15,2.30,6.00,9.30
భ్రమరాంబ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45
మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 7.30am
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 8.00,11.15,2.15
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 7.45,11.30,2.30,6.30,9.30
శ్రీకృష్ణ 70ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15
శ్రీ సాయిరాం - మల్కాజ్‌గిరి 7.45am
BR హైటెక్ - మాదాపూర్ 8.00am
సుష్మ - వనస్థలిపురం 8.00am
ఘుణంగ 70 - జీడిమెట్ల 7.30am

రేపే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70ఎంఎం - నారాయణగూడ 11.00,6.00
మహాలక్ష్మి 70 ఎంఎం - కొత్తపేట 11.15,6.15
ఆరాధన 70 ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
సాయిపూజ ఎ/సి - సూరారం 11.00,2.00,6.00,9.00
సెంట్రల్ మాల్ - పంజాగుట్ట 11.10am
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
జిఎస్ఎం - మదీనగూడ 1.15pm
మంజీరామాల్ - కూకట్‌పల్లి
సుధా - శాలిబండ
DM UNIVERSAL STUDIOS THRO 9030161717

A NEW ERA BLOCKBUSTER నేడే చూడండి



సప్తగిరి 70 ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00
శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30
శివశక్తి 70 ఎంఎం - కాప్రా 11.00,2.00,6.00,9.00

మార్చి 2న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
8.00,11.15,2.30,6.00,9.30
భ్రమరాంబ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
మల్లికార్జున 70 - కూకట్‌పల్లి
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
తాక్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్
శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి
BR హైటెక్ - మాదాపూర్
రామకృష్ణ 35ఎంఎం ఎ/సి - అబిడ్స్
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం
జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
రామకృష్ణ 70ఎంఎం ఎ/సి - అబిడ్స్
రంగ 70ఎంఎం - జీడిమెట్ల
నర్తకి 70 ఎ/సి - అల్వాల్
లక్ష్మి 70 ఎంఎం - శంషాబాద్
కుమార్ 70ఎంఎం ఎ/సి - కాచిగూడ
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ
వైజయంతి 70 ఎ/సి - నాచారం
సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్
ముకుంద్ 70 - మేడ్చల్
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

రేపే బ్రహ్మాండమైన విడుదల




సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.50am
జిఎస్ఎం - మదీనగూడ 11.30am
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 2.00pm
NTR CINEMAS 9030161717

రేపే బ్రహ్మాండమైన విడుదల




ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.05am
ONE MEDIA 7799090708

మార్చి 2న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.30,6.00,9.30
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound



AMB CINEMAS GACHHIBOWLI
PRASADS MULTIPLEX NTR GARDENS
SUJANA FORUM PRISTAGE MALL - KPHB | CENTRAL MALL - PANJAGUTTA | GVK ONE - BANJARA HILLS | GSM MALL - MIYAPUR | SATTVA NECKLACE MALL - KAVADIGUDA |
MANTRA MALL - ATTAPUR

విజయవంతమైన 3వ వారం



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00

GLOBAL CINEMAS LLP



దేవి 70 ఎంఎం - ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్ 11.00,2.30,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

SRI VIJAYA FILMS



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

మల్లన్న భక్తులకు అందని

అభిషేకం లడ్డూ

- టెండర్ నిబంధనలు బేఖాతరు
- 100 గ్రాముల పరిమాణం గల లడ్డూ తయారీకి కిలోకు రూ.38
- 400 గ్రాముల అభిషేక లడ్డూ తయారీకి కిలోకు 1పైసా చొప్పున టెండర్
- లేబర్ చార్జీల చెల్లింపులో భారీ వ్యత్యాసంతో విముఖం
- ఆలయాధికారుల మౌనం


మల్లన్న కల్యాణంలో పాల్గొన్న భక్తులు(ఫైల్)

చేర్యాల, ఫిబ్రవరి 28: కొమురవెల్లి మల్లికార్జున స్వామి దర్శనార్థం వచ్చే భక్తులతో పాటు ఆర్జితసేవలు నిర్వహించిన వారికి అందించే అభిషేకం లడ్డూ ప్రసాదం కరువవుతున్నది. అభిషేకం లడ్డూలు అందుబాటులో ఉండేలా చూడాలని దేవాదాయశాఖ ఉన్నతాధికారులు గతంలో ఆదేశాలిచ్చినా ఇక్కడ మాత్రం తుంగలో తొక్కుతున్నారు. ఆలయాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటం వలన టెండర్ దారుడికి కలిసి వస్తుండమే కాకుండా ఆలయానికి అనవసర భారం మోపుతున్నారు. సాధారణంగా విక్రయించే 100 గ్రాముల పరిమాణం లడ్డూకు, 400 గ్రాముల పరిమాణం గల అభిషేకం లడ్డూ తయారీకి చెల్లించే లేబర్ చార్జీలలో భారీ వ్యత్యాసం ఉండటంతో కాంట్రాక్టర్ విముఖంగా వ్యవహరిస్తున్నారు.

గతంలో ఆలయం ఆధ్వర్యంలోనే లడ్డూ ప్రసాదం తయారు చేసేవారు. కానీ నిర్వహణ భారంగా మారడంతో కొన్నాళ్లుగా ముడి సరుకులిచ్చి తయారు చేయిస్తున్నారు. అందుకు టెండర్లు నిర్వహించి లేబర్ చార్జీలు చెల్లిస్తున్నారు. ఈ క్రమంలో కాంట్రాక్టర్లు తక్కువ లేబర్ చార్జీ ధరకు అభిషేకం లడ్డూను, ఎక్కువ ధరకు సాధారణ లడ్డూ తయారీ చేయించి ఇస్తామని టెండర్ పొందినప్పటికీ ఏమాత్రం గిట్టుబాటు కాదన్న కారణంగా అభిషేకం లడ్డూను విస్మరించి వాటిస్థానంలో సాధారణ లడ్డూలు అందిస్తూ టెండర్ నిబంధనలు బేఖాతర్ చేస్తున్నారు. తద్వారా భక్తులకు అభిషేకం లడ్డూ అందుబాటులో ఉండకపోవడంతో ఉసూరుమంటున్నారు.

వీఐపీ దర్శనం, అభిషేకం, కల్యాణం చేసిన భక్తులకు లడ్డూ

మల్లన్న నిత్య కల్యాణంలో పాల్గొన్నవారితో పాటు అభిషేకం చేస్తున్న భక్తులు రూ.900 చెల్లించి టికెట్ తీసుకుంటున్నందుకు ఆలయవర్గాలు ఆశీర్వాద పూర్వకంగా ఓం నమఃశ్శివాయ జరీ షల్లా, రెండు జాకెట్ పీసులతో పాటు 400 గ్రాముల అభిషేకం లడ్డూ ప్రసాదం అందించాల్సి ఉన్నది. రూ.500 చెల్లించి వీవీ ఐపీ ప్రత్యేక దర్శన టికెట్ తీసుకున్న వారికి ఉచితంగా అభిషేకం లడ్డూను అందజేయాల్సి ఉన్నది. గతంలో కొద్దిమంది మాత్రమే ఆర్జితసేవలు జరిపినా రానురాను సంఖ్య పెరుగుతూ వస్తున్నది.

ఒక్కపైసాకు బదులు రూ.38 చెల్లింపు

లడ్డూ రుచికరంగా ఉండేందుకు నాణ్యతలో రాజీ పడకుండా దిట్టం నుంచి సమపాళ్లలో ముడిసరుకులు అందిస్తున్నారు. 1 కిలో శనగ పిండికి 2 కిలోల చక్కర, 650 గ్రాముల నెయ్యి, 50 గ్రాముల కాజు, 50 గ్రాముల కిస్‌మిస్, 50 గ్రాముల మిస్రీ, ఏడున్నర తులాల యాలకులు, తులంన్నర జాజికాయ, తులంన్నర పచ్చ కర్పూరం అందిస్తున్నారు. కిలో శనగ పిండి ప్రాతిపదికన 100 గ్రాముల లడ్డూలు 42, 400 గ్రాముల లడ్డూలు 11 తయారుచేసి ఇవ్వాలి. అందుకు 100 గ్రాముల లడ్డూను కిలోమేర తయారు చేయించి ఇచ్చినందుకు రూ.38, అలాగే 400 గ్రాముల పరిమాణం గల అభిషేకం లడ్డూ తయారీకి కేవలం ఒక్కపైసా చొప్పున చెల్లించాల్సి ఉన్నది. కానీ రెండు రకాల లడ్డూల తయారీ లేబర్ చార్జీలలో భారీగా తేడా ఉండటంతో టెండర్ దారుడు అభిషేకం లడ్డూలు విస్మరించి 400 గ్రాముల లడ్డూ బదులు 100 గ్రాముల పరిమాణం గల నాలుగు లడ్డూలు అందజేస్తున్నారు.

నిత్యం వేలాది లడ్డూల విక్రయం

మల్లన్న దర్శనార్థం సాధారణ రోజుల్లో నిత్యం 3-5 వేలు, ఆదివారం రోజున 10-15 వేల మంది వస్తున్నారు. అలాగే జాతర సమయంలో నిత్యం 5-10 మంది, ఆదివారాలలో 30-50 వేలమంది వస్తున్నారు. తద్వారా నిత్యం 2-4 వేలు, ఆదివారం 8-10 వేలు లడ్డూలు, జాతర కాలం సాధారణ రోజుల్లో నిత్యం 5-8 వేలు, ఆది వారాలలో 15-25 వేల లడ్డూలు విక్రయమవుతున్నాయి. అభిషేకం లడ్డూల స్థానంలో సాధారణ లడ్డూలు అందిస్తుండటంతోపాటు లేబర్ చార్జీలు పైసాకు బదులు రూ.38చొప్పున అడ్డగోలుగా చెల్లించాల్సి వస్తుండటంతో ఆలయానికి భారీ గండిపడుతున్నా ఆలయవర్గాలు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు.

చెల్లింపులపై దృష్టి పెడితే..

ఆర్జితసేవలు జరిపిన వారితో వీవీఐపీ దర్శన టికెట్లు తీసుకున్న వారెంతమంది.. వారికి ఎన్ని అభిషేకం లడ్డూల జారీచేశారన్న వివరాలు పొందుపరిచిన డీసీఆర్‌తో పాటు ప్రసాద తయారీదారుడికి చెల్లించే డబ్బుల వివరాలు పరిశీలిస్తే అసలు బాగోతం బయల్పడనున్నది. ఒక కిలోకు పైసా చెల్లించాల్సి ఉండగా, అభిషేకం లడ్డూ తయారు చేయకున్నా కిమ్మనకుండా వ్యవహరిస్తుండటం పట్ల అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. ఆలయ ఆదాయ పరిరక్షణతో పాటు వనరులు పెంపొందిస్తున్నామని చెబుతున్న పునరుద్ధరణ కమిటీ అభిషేక లడ్డూ ప్రసాద విషయంలో జరుగుతున్న 'చెల్లింపు'ల పైనా దృష్టి సారించాలని భక్తులు కోరుతున్నారు.


ఆలయంలో తయారుచేస్తున్న లడ్డూ ప్రసాదం


400 గ్రాముల పరిమాణం గల అభిషేకం లడ్డూ


అభిషేకం లడ్డూకు బదులు అందిస్తున్న నాలుగు 100 గ్రాముల లడ్డూ ఉన్న కవర్లు

నిరుపయోగంగా క్రీడా ప్రాంగణాలు

- ఎక్కడా కనిపించని ఆట వస్తువులు
- అందుబాటులోకి తీసుకురావాలని క్రీడాకారుల వేడుకోలు


ఎన్సాన్‌పల్లిలోని క్రీడా ప్రాంగణం

సిద్దిపేట అర్బన్, ఫిబ్రవరి 28: గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గత ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసింది. ప్రస్తుతం అందులో ఆట వస్తువులు లేకపోవడంతో అవి నిరుపయోగంగా మారాయి. సిద్దిపేట అర్బన్ మండలంలో 12 గ్రామపంచాయతీలు ఉండగా 11 గ్రామపంచాయతీల్లో క్రీడా ప్రాంగణాలను ప్రారంభించారు. ఫొటోల ఫోజుల కోసమో.. ఆట వస్తువులను పొందడం కోసమో.. తెలియదు కానీ.. ప్రాంగణాలు ప్రారంభించిన కొద్దిరోజులే ఆటలు నిర్వహిస్తున్నట్లు ఫొటోలతో సరిపెట్టారని విమర్శలు ఉన్నాయి. ఇప్పటివరకు గ్రామీణస్థాయిలో క్రీడా ప్రాంగణాలను ఏ స్థాయిలో ఉపయోగించుకున్నారు..? ఎంతమంది క్రీడాకారులను తయారు చేశారంటే శూన్యమే అని చెప్పాలి. కొన్ని గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలకు స్థలం కేటాయిస్తే.. మరికొన్ని గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలో కొంత స్థలాన్ని కేటాయించారు.

క్రీడా సామగ్రి ఏమైనట్లు?

గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయడంతో పాటు ఒక్కో గ్రామపంచాయతీకి సుమారు రూ.లక్షకు పైగా విలువ చేసే క్రీడా సామగ్రిని గ్రామ ప్రజాప్రతినిధులకు, సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు అందజేసింది. క్రీడా ప్రాంగణాల ఉపయోగం లేకపోవడంతో.. ప్రస్తుతం ఆ క్రీడా సామగ్రి ఎక్కడుందనేది ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి క్రీడా ప్రాంగణాలను, క్రీడా సామగ్రిని ఉపయోగంలోకి తీసుకురావాలని గ్రామీణస్థాయి క్రీడాకారులు కోరుతున్నారు.

రాజంపేట వాసికి గోల్డ్‌మెడల్

● గవర్నర్ చేతులమీదుగా అందుకున్న వినయ్‌కుమార్


గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకుంటున్న వినయ్‌కుమార్

నంగునూరు, ఫిబ్రవరి 28: పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ 16వ స్నాతకోత్సవం సందర్భంగా 2021-23 ఎంఏ పీజీ రంగస్థల కళల శాఖ (థియేటర్ ఆర్ట్స్) కోర్సు లో నంగునూరు మండలంలోని రాజంపేటకు చెందిన కాటం విజయ్‌కుమార్ గోల్డ్‌మెడల్ సాధించారు. బుధవారం ఉదయం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ చేతులమీదుగా వినయ్‌కుమార్ గోల్డ్ మెడల్‌తో పాటు సర్టిఫికెట్‌ను అందుకున్నారు. ఈ సందర్భంగా వినయ్‌కుమార్ మాట్లాడుతూ గవర్నర్ చేతులమీదుగా గోల్డ్ మెడల్ అందుకోవడం సంతోషంగా ఉన్నదని, భవిష్యత్‌లో ఈ ప్రోత్సాహంతో మరింత ఉన్నతమైన స్థానం కోసం కృషి చేస్తానని తెలిపారు. తనను ప్రోత్సహించి ముందుకు నడిపించిన హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్, డీన్ కోట్ల హనుమంతరావు, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్, అధ్యాపక బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లాస్థాయి కబడ్డీ జట్టు ఎంపిక పోటీలు


జిల్లాస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన మెదక్ జిల్లా జట్టు

మెదక్ అర్బన్, ఫిబ్రవరి 28: జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం మండల పరిధిలోని మాచవరంలో జిల్లాస్థాయి పురుషుల కబడ్డీ జట్టు ఎంపిక పోటీలు ఉత్సాహంగా జరిగాయి. ఎంపికే లక్ష్యంగా యువకులు కబడ్డీ కూత కూశారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జట్టుకు ఎంపిక చేశారు. జిల్లా జట్టులో రాకేష్, నిఖిల్, నర్సింహులు, నరేష్, సందీప్, శ్రీకాంత్, నగేష్, గణేష్, వెంకటేశం, తిరుపతి, కిరణ్ ఎంపికైనట్లు అసోసియేషన్ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి తెలిపారు. వచ్చేనెల 2 నుంచి 4 వరకు నాగార్జునసాగర్‌లో నిర్వహించే 70వ రాష్ట్రస్థాయి పురుషుల కబడ్డీ పోటీల్లో జిల్లా జట్టు పాల్గొంటుందన్నారు. కార్యక్రమంలో డీవైఎస్‌వో నాగరాజు, అసోసియేషన్ సభ్యులు కుమార్, రవి, శశికుమార్, సాయిలు, శివ, ప్రభాకర్ పాల్గొన్నారు.

శ్రీభగలాముఖి అమ్మవారి ఉత్సవాలు ప్రారంభం


శ్రీభగలాముఖి అమ్మవారి ఉత్సవాలలో భాగంగా ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

శివ్వంపేట, ఫిబ్రవరి 28: మండల కేంద్రమైన శివ్వంపేటలోని శ్రీ భగలాముఖి అమ్మవారి ప్రథమ వార్షికోత్సవాలు బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలకు శ్రీమఠం లలిత త్రిపుర సుందరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ బ్రహ్మానంద సరస్వతి హాజరయ్యారు. మొదటిరోజు గణపతిపూజ, పుణ్యాహవచనము, మండప స్థాపన, పూర్వక పూజ, గోపుజ పల్లకీసేవ నిర్వహించారు. కాగా కుంకుమార్చనలో మహిళ భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రియాంక చేసిన భరతనాట్యం అందరినీ ఆకట్టుకున్నది. ఎమ్మెల్యే సునీతారెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నీలం మధు, ట్రస్టు ప్రతినిధులు శివకుమార్‌గౌడ్, జడ్పీటీసీ పబ్బ మహేష్‌గుప్తా, పురుషోత్తంశర్మ, శ్రీనివాస్‌గౌడ్, పూజారి సంతోష్‌శర్మ, పబ్బ స్వరూపరమేష్‌గుప్తా దంపతులు పాల్గొన్నారు.

ఘనంగా ఉర్సు ప్రారంభం


ఉర్సులో భాగంగా ప్రార్థనలు చేస్తున్న మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

గజ్వేల్, ఫిబ్రవరి 28: గజ్వేల్ పట్టణంలోని ప్రముఖ గ్యారాషహీద్ దర్గాలో ఉర్సు మంగళవారం రాత్రి అట్టహాసంగా ప్రారంభమైంది. గజ్వేల్ పట్టణంలోని జామైమజీద్ నుంచి గ్యారషహీద్ దర్గా వరకు గంధం ఊరేగింపును నిర్వహించగా, ప్రజ్ఞాపూర్‌లోని ఆయా మజీద్‌ల నుంచి గంధం ఊరేగింపును నిర్వహించి దర్గాకు చేరుకున్నారు. గ్యారాషహీద్ దర్గాలో గంధం సమర్పించి, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం హైదరాబాద్ వారిచే ఖవ్వాలీని నిర్వహించారు. ఈ ఉర్సులో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పాల్గొన్నారు. వారితో ముతావలీ, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సయ్యద్ మతీన్, యూత్ కాంగ్రెస్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సర్దార్‌ఖాన్ తదితరులు ఉన్నారు.

వేలం పాట ఆదాయం రూ.2.95 లక్షలు


బహిరంగ టెండర్లు వేస్తున్న దేవాదాయ శాఖ అధికారులు

నారాయణరావుపేట, ఫిబ్రవరి 28: బుగ్గరాజేశ్వరస్వామి ఆలయం దుకాణాల బహిరంగ వేలం పాటల ద్వారా ఆలయానికి రూ.2.95 లక్షల ఆదాయం వచ్చినట్లు దేవాదాయశాఖ సూపరింటెండెంట్ రంగారావు తెలిపారు. బుధవారం నారాయణరావుపేట మండల కేంద్రంలోని బుగ్గరాజూశ్వరస్వామి ఆలయం వద్ద మహా శివరాత్రి సందర్భంగా దుకాణాలకు వేలం నిర్వహించారు. కొబ్బరికాయల దుకాణం, పులిహోర, లడ్డూ, పార్కింగ్ ఇతరత్రా వాటికి వేలం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీరాములు, దేవాదాయశాఖ ఈవో మోహన్‌రెడ్డి, ఆలయ చైర్మన్ పొదిల కిషన్, ఎంపీపీ ఉపాధ్యక్షుడు సంతోష్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కోనయ్యగారి ఎల్లయ్య, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చెరువులో పడి వ్యక్తి మృతి

కౌడిపల్లి, ఫిబ్రవరి 28: చెరువులో పడి వ్యక్తి మృతిచెందాడు. కౌడిపల్లి మండలం కొటాల గ్రామానికి చెందిన కొడకండ్ల ప్రభాకర్(50) భార్య సుశీలతో మంగళవారం ఉదయం 10 గంటలకు పొలం వద్దకు వెళ్లి వస్తానని చెప్పి వెళ్లాడు. రాత్రి 10 అవుతున్నా ఇంటికి రాకపోయే సరికి భార్య ఫోన్‌చేసింది. అయినా ఎత్తలేదు. దీంతో ఆందోళన చెందిన కుటుంబసభ్యులు చుట్టుపక్కల వెతికినా ఆచూకీ లభించలేదు. బుధవారం ఉదయం గ్రామ సమీపంలోని చౌదరి చెరువు గట్టు వద్ద ప్రభాకర్ బట్టలు, చెప్పులు కనిపించాయి. గ్రామస్థులు ఉదయం 7 నుంచి 11 గంటల వరకు వెతకగా.. ప్రభాకర్ మృతదేహం లభ్యమైంది. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నర్సాపూర్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. భార్య సుశీల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నిలిచిపోయిన ట్రైడెంట్ వేలం ప్రక్రియ


ట్రైడెంట్ కర్మాగారం వేలం పాటకు ఏర్పాట్లు చేసిన అధికారులు

జహీరాబాద్, ఫిబ్రవరి 28: జహీరాబాద్ మండలంలోని కొత్తూర్(బి) గ్రామంలో గల ట్రైడెంట్ చక్కెర కర్మాగారం వేలం ప్రక్రియ బుధవారం నిలిచిపోయింది. యాజమాన్యం చెరకు రైతులకు రూ.7.38 కోట్ల పెండింగ్ బిల్లులతోపాటు, కార్మికుల వేతనాలు రూ.2 కోట్లను కలుపుకుని మొత్తం 9.38 కోట్లు చెల్లించాల్సి ఉన్నదని చక్కెరశాఖ అధికారి రాజశేఖర్ తెలిపారు. అయితే కర్మాగారం పెండింగ్ బిల్లులు ఇవ్వడంలో మొండికేయడం మూలంగానే ఉన్నతాధికారుల ఆదేశాలతో రెవెన్యూ రికవరీ చట్టం కింద బుధవారం కర్మాగారాన్ని వేలం వేసేందుకు నిర్ణయించామన్నారు. అందులో భాగంగా రెవెన్యూ, చక్కెరశాఖ, తదితర శాఖలకు చెందిన అధికారులు కర్మాగారాన్ని వేలం వేసేందుకు వెళ్లారు. దీంతో వేలం పాటలో పాల్గొనేందుకు ఎవరూ ముందుకు రాలేదు. స్థానికంగా కర్మాగారం వద్ద నెలకొన్న విషయాన్ని కలెక్టర్‌కు విన్నవిస్తామని రాజశేఖర్ తెలిపారు. ఇదిలా ఉండగా కర్మాగారానికి చెందిన ఓ డైరెక్టర్ మాత్రం మంగళవారం రాత్రి రైతుల ఖాతాల్లో సుమారు రూ.5 కోట్లు వేశారని, ఇంకా రూ.4.38 కోట్లు వేయాల్సి ఉన్నదన్నారు. కర్మాగారాన్ని మరోమారు వేలం వేసేందుకు తేదీలను ఖరారు చేస్తారా లేదా అనే విషయం ఉన్నతాధికారుల నిర్ణయాన్ని బట్టి ఉంటుందని ఆయన వివరించారు. ఈ వేలం పాటలో జహీరాబాద్ ఇన్‌చార్జి తహసీల్దార్ మల్లేష్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ వంశీ, ఆర్ఐ రుక్మోద్దీన్, వివిధశాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మానవ అన్వేషణ స్వరూపమే సైన్స్

సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో బుధవారం జాతీయ సైన్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్ సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. రామన్ ఎఫెక్ట్ భౌతిక శాస్త్రంలో ఒక విప్లవాన్ని సృష్టించిందన్నారు. మానవ అన్వేషణ స్వరూపమే సైన్స్ అని చెప్పారు. ఈ సందర్భంగా విద్యాలయాల్లో విద్యార్థులు తమ సృజనాత్మకతతో వైజ్ఞానిక ప్రదర్శనలు ఏర్పాటు చేసి వాటి ఉపయోగం, ప్రయోజనాలు వివరించారు.

సంగారెడ్డి అర్బన్, ఫిబ్రవరి 28: సంగారెడ్డిలోని శాంతి నగర్ సెయింట్ ఆంథోనీస్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. సర్ సి.వి.రామన్ చిత్ర పటానికి పాఠశాల అధినేత సల్మోన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కరుణాకర్‌రెడ్డి నివాళులర్పించారు. సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో విజేతలకు బహుమతులను అందజేశారు. పాఠశాలలో స్టూడెంట్స్ లెడ్ కాన్ఫరెన్స్-2 కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అరుణారెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ హెడ్ జయబాలరెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ విజయకుమార్ రెడ్డి పాల్గొన్నారు.

● **మెదక్ అర్బన్:** స్థానిక సిద్ధార్థ్ మోడల్ హైస్కూల్‌లో విద్యార్థులు సైన్స్, గణితావిష్కరణలను ప్రదర్శించారు. సిద్ధార్థ్ విద్యా సంస్థల చైర్మన్ శ్రీనివాస్ చౌదరి తిలకించి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సంధ్యారాణి పాల్గొన్నారు. మంబోజిపల్లి గీతా ఉన్నత పాఠశాలలో సైన్స్ డే ను నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాధవి పాల్గొన్నారు.

● **జహీరాబాద్:** అల్గోల్ గ్రామంలో గల మైనార్టీ బాలుర గురుకుల పాఠశాలలో సైన్స్‌దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు తయారుచేసిన రోబోటిక్, త్రీడీ ప్రింటర్, వర్మీ కంపోస్ట్, వాల్కోనెఎయిర్ కూలర్, స్మోక్‌డిటెక్టర్, కాలుష్య నియంత్రణ యంత్రం పరికరాలను ఇస్రో జూనియర్ ఇంజనీర్ రవివర్మ పరిశీలించి అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌లు జమీల్, రాములు పాల్గొన్నారు.

● **పెద్దశంకరంపేట:** పెద్దశంకరంపేటలోని బాలికల ఉన్నత పాఠశాలలో, బాలల ఉన్నత పాఠశాల, కస్తూర్బా గాంధీ పాఠశాలల్లో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్లు ఆకట్టుకున్నాయి. కార్యక్రమాల్లో మండల నోడల్ అధికారులు వెంకటేశం, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

● **పుల్‌కల్:** చౌటకూర్ మండలంలోని సుల్తాన్‌పూర్ జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి.నరసింహ, సీఆర్‌సీ చైర్మన్ సురేష్ శ్రీపాద పాల్గొన్నారు. శివంపేట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం ప్రభాకర్ ఆధ్వర్యంలో సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు మేక ఊపిరితిత్తులు పని చేసే విధానాన్ని ప్రత్యక్షంగా చూపించారు. ఉమ్మడి పుల్కల్ మండలంలోని పాఠశాలలు, కళాశాలల్లో సైన్స్ డేను నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రాఘవేందర్ రావు, వివిధ విభాగాధిపతులు శ్రీనివాసులు, ప్రసన్నలక్ష్మీ, రజనేష్, చంద్రశేఖరయ్య పాల్గొన్నారు.

● **రామచంద్రాపురం:** తెల్లాపూర్ ప్రభుత్వ పాఠశాలలో సైన్స్ డేను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది.

● **వెల్దుర్తి:** వెల్దుర్తి ఉన్నత పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్‌ను హెచ్‌ఎం సాంబయ్య ప్రారంభించారు.

● **నాగల్‌గిద్ద:** మండల పరిధిలోని మోర్గి మోడల్ కళాశాలలో జాతీయ సైన్స్ డే ను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రమేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

● **నారాయణఖేడ్:** మైనార్టీ కళాశాలతో పాటు జ్యోతిబాఫూలే, విజేత పాఠశాలల్లో సైన్స్ డేను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మైనార్టీ కళాశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖాదర్ పాల్గొన్నారు.



పెద్దశంకరంపేట బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిట్లను తిలకిస్తున్న అధికారులు

● **జిన్నారం:** బొల్లారం ప్రభుత్వ పాఠశాలలో జాతీయ సైన్స్ డే ను నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మంగీలాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● **చిన్నశంకరంపేట:** మండల కేంద్రంతో పాటు సూరారం, చందంపేట, మిర్జాపల్లి, మడూర్, శాలిపేట గ్రామాల పాఠశాలల్లో విద్యార్థులు అన్ని సబ్జెక్టుల నుంచి వివిధ నమూనాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సాయిరెడ్డి, మాజీ సర్పంచ్ నీరజాపవన్‌గౌడ్, ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పోచయ్య, మాజీ ఉప సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

● **శివ్వంపేట:** శివ్వంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెద్దగొట్టిముక్లలోని కస్తూర్బా గాంధీ పాఠశాలల్లో నిర్వహించిన సైన్స్ డే లో జిల్లా విద్యాధికారి రాధకిషన్ పాల్గొన్నారు. కార్యక్రమంలో సైన్సు అధికారి రాజిరెడ్డి, ఎంఈవో బుచ్యానాయక్ పాల్గొన్నారు.

● **గుమ్మడిదల:** గుమ్మడిదలలో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థుల ఎగ్జిబిట్లను జడ్పీటీసీ కుమార్‌గౌడ్, బీవీఆర్‌ఐటీ కాలేజీ డైరెక్టర్ లక్ష్మీప్రసాద్, అకడమిక్ డీన్ మురళీక్రిష్ణ పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుబ్బలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● **పాపన్నపేట:** కుర్తివాడతో పాటు మండలంలోని పాఠశాలల్లో సైన్స్ డే ను నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాంకిషన్ పాల్గొన్నారు.

● **చేగుంట:** మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ విజ్ఞాన దినోత్సవం నిన్న ఘనంగా జరుపుకున్నారు. శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో విద్యార్థులు సోలార్ సిస్టం, శాటిలైట్ అండ్ ప్లాంటేషన్, మానవుడి నిర్మాణం, పని చేయు విధానం పై ప్రదర్శనలు ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు ఎం.వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

● **మాసాయిపేట:** మాసాయిపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సైన్స్ డేలో తూప్రాన్ డీఎస్పీ వెంకటరెడ్డి పాల్గొన్నారు. విద్యార్థుల సైన్స్ ప్రదర్శనలు తిలకించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రంగారెడ్డి, భాగ్యలక్ష్మి, సమిత, నాగరాజు, భాష, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ సిద్ధిరాములుగౌడ్, భిక్షపతి పాల్గొన్నారు.

● **కంది:** చేర్యాల ఉన్నత పాఠశాలలో జాతీయసైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సైన్స్‌కు సంబంధించిన పరికరాలతో ప్రయోగాలను చేసి ప్రదర్శించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోమశేఖర్, జగన్మోహన్‌రెడ్డి, స్వప్న, లక్ష్మయ్య, రాజు, సంజీవులు, మీనాక్షి, నిర్మల, నర్సింలు, ధన్‌రాజ్, రాములు, శోభ తదితరులు పాల్గొన్నారు.

● నిజాంపేట: నిజాంపేట మండల పరిధిలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సైన్స్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాగరిక, ఎల్లయ్య, ఉపాధ్యాయులు రజిని, మన్మధ, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

● **రామాయంపేట:** పట్టణంలోని వివేకానంద విద్యాలయం, మంజీర పాఠశాలల్లో విద్యార్థులు ప్రదర్శించిన సెన్సార్‌తో తయారు చేసిన పరికరాలు ఆకట్టుకున్నాయి. సీఐ వెంకటేష్, ఎస్‌ఐ రంజిత్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ విద్యాసాగర్ ప్రదర్శనలను తిలకించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ రాంకుమార్, జితేందర్‌రెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సంగారెడ్డి సెయింట్ ఆంథోనీస్ స్కూల్‌లో..



పెద్దగొట్టిముక్లలోని కస్తూర్బా పాఠశాలలో విద్యార్థుల ప్రదర్శనను పరిశీలిస్తున్న డీఈవో



మంబోజిపల్లి గీతా ఉన్నత పాఠశాలలో



కుర్తివాడ ఉన్నత పాఠశాలలో..

సిరిసిల్లా జోన్‌లో కలిపితే ఎందుకు మాట్లాడలేదు?

● **ఎమ్మెల్యే సునీతారెడ్డిని ప్రశ్నించిన కాంగ్రెస్ నాయకులు**



నర్సాపూర్ పట్టణంలో పర్యటిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నర్సాపూర్, ఫిబ్రవరి 28: కూత వేటు దూరంలో హైదరబాద్ జోన్‌లో కాకుండా మెదక్ జిల్లాను దూరంగా ఉన్న సిరిసిల్లా జోన్‌లో బీఆర్‌ఎస్ ప్రభుత్వం కలిపినప్పుడు ఆ ప్రభుత్వంలో కీలక పదవిలో ఉండి కూడా ఎందుకు మాట్లాడలేదని ఎమ్మెల్యే సునీతారెడ్డిని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్ ప్రశ్నించారు. అప్పుడు తన స్వార్థ రాజకీయాల కోసం నోరు మెదపని సునీతారెడ్డి ఇప్పుడు జోన్ విషయంపై మాట్లాడుతుండడం విచారకరమన్నారు. బుధవారం నర్సాపూర్ పట్టణంలోని పలు వార్డుల్లో వారు పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యేగా సునీతారెడ్డికి నర్సాపూర్ నియోజకవర్గ అభివృద్ధి కంటే తన రాజకీయ ప్రయోజనాలే ప్రధానమని విమర్శించారు. ఇదిలా ఉండగా పట్టణానికి టీఎస్‌ఐఎఫ్‌డీసీ నిధులు రూ.31కోట్లతో మురుగు కాల్వలు, సీసీరోడ్ల నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. త్వరలోనే నియోజకవర్గానికి రూ.పదికోట్ల అభివృద్ధి నిధులు రానున్నట్లు వెల్లడించారు. బీఆర్‌ఎస్ పదేళ్ల పాలనలో నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడిందని, నిధులన్నింటినీ అప్పటి మంత్రి హరీశ్‌రావు తన సొంత నియోజకవర్గానికే మళ్లించుకునిపోయాడని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని నియోజకవర్గాలకు సముచిత స్థానం కల్పిస్తూ అన్నింటిని సమానంగా అభివృద్ధి చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌గుప్తా, పట్టణ అధ్యక్షుడు డి.అంజిగౌడ్, నాయకులు ఉదయ్, రిజ్వాన్, రషీద్, మల్లేశ్‌యాదవ్, శ్రీనివాస్‌రావుతో పాటు పలువురు పాల్గొన్నారు.

అర్చకులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

పెద్దశంకరంపేట, ఫిబ్రవరి 28: ధూపదీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దౌలతాబాద్ వాసుదేవశర్మ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కలిశారు. అర్చకుల సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వాసుదేవశర్మ మాట్లాడుతూ.. అర్చకులకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ, ప్రతి నెల వేతనాలు అందజేయాలని విన్నవించారు. మంత్రిని కలిసిన వారిలో రాష్ట్ర అర్చక సంఘం ఉపాధ్యక్షుడు గుడి చంద్రశేఖర్‌శర్మ, కార్యదర్శి వెంకటాద్రి స్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఫణికుమార్‌శర్మ, మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బసవలింగం, అమరేశ్వర్, రాజేశ్వరశర్మ, శివప్రసాద్, శ్రీనివాసచార్యులు వెంకటేశ్వర్లు, విద్యాసాగర్, తదితరులు ఉన్నారు.

ఆత్మహత్యకు యత్నించిన మహిళ మృతి

హవేళీఘణపూర్, ఫిబ్రవరి 28: ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యకు యత్నించిన మహిళ చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండలంలోని సుల్తాన్‌పూర్ తండాలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సుల్తాన్‌పూర్ తండాకు చెందిన ముడావత్ సుర్తి(48) వ్యవసాయం చేస్తూ జీవనం సాగించేది. అయితే ఆర్థిక ఇబ్బందులతో ఇంటిలో ఎప్పుడు గొడవలు జరుగుతుండేవి. మనస్థాపానికి గురైన సుర్తి గత ఆదివారం ఇంట్లో ఎలుకల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గమనించిన కుటుంబీకులు మెదక్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందింది. మృతురాలి మేనల్లుడు సురేష్ ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ ఆనంద్‌గౌడ్ తెలిపారు.

తాగునీటి సమస్య లేకుండా చూడాలి



అధికారులతో మాట్లాడుతున్న జడ్పీ సీఈవో ఎల్లయ్య

వెల్దుర్తి, ఫిబ్రవరి 28: వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని జడ్పీ సీఈవో ఎల్లయ్య సూచించారు. బుధవారం వెల్దుర్తి ఎంపీడీవో కార్యాలయాన్ని డిప్యూటీ సీఈవో రంగాచార్యులతో కలిసి ఆయన తనిఖీ చేశారు. కార్యాలయంలోని రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వెల్దుర్తి మండలంలో 60 శాతం మేర ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకుంటున్నారని చెప్పారు. మిగిలిన కూలీలకు కూడా భాగస్వాములయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం జిల్లాలో నీటి ఎద్దడి నివారణకు స్పెషల్ గ్రాంట్ విడుదల చేసిందని, జిల్లా వ్యాప్తంగా ప్రణాళికను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఆయనవెంట ఎంపీడీవో జగదీశ్వరాచారి, ఎంపీవో విఘ్నేశ్వర్, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

క్రీడా ప్రాంగణంలో గ్రంథాలయ నిర్మాణం చేపట్టవద్దు

మండల కేంద్రమైన వెల్దుర్తిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సంబంధించిన క్రీడా ప్రాంగణంలో నూతన గ్రంథాలయ నిర్మాణం చేపట్టవద్దని జడ్పీ సీఈవో ఎల్లయ్యను మెదక్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కృష్ణగౌడ్, ఎస్ ఎంపీ చైర్మన్ వెంకటేశం, మాజీ వార్డు సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్ విన్నవించారు. పాఠశాలకు సంబంధించిన స్థలాన్ని అక్రమ రిజిస్ట్రేషన్ చేశారని, పాఠశాల క్రీడా ప్రాంగణంలో నిర్మాణాలు చేపడితే విద్యార్థులు క్రీడలకు దూరమవుతారని వివరించారు. అక్రమ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని వారు సీఈవోను కోరారు.

సీసీ రోడ్డు పనులు షురూ



బొమ్మారెడ్డిగూడెంలో పనులను ప్రారంభిస్తున్న నాయకులు

పుల్‌కల్, ఫిబ్రవరి 28: ఉమ్మడి పుల్కల్ మండలంలోని గొంగ్లూరు, బొమ్మారెడ్డిగూడెం గ్రామాల్లో రూ.25 లక్షలతో సీసీరోడ్డు పనులను బుధవారం కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. గొంగ్లూరులో డీసీసీబీ మాజీ డైరెక్టర్ రాంసాని రామచంద్రారెడ్డి పనులను ప్రారంభించారు. బొమ్మారెడ్డిగూడెంలో సీనియర్ నేత చక్రియాల మల్లారెడ్డి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు కలాలి ఈశ్వర్‌గౌడ్, జాదవ్ రఘునాయక్, గణపతినాయక్, రవీందర్, హరిసింగ్, పీనా పాల్గొన్నారు.

గొర్రెగట్టు గ్రామంలో

మునిపల్లి: గొర్రెగట్టు గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పెద్దగోపులారం ఎంపీటీసీ బుర్కల పాండు, తాజా మాజీ ఉప సర్పంచ్ వీరన్నపాటిల్ ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు రాజేశ్వర్‌రావు, రాంరెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సతీష్‌కుమార్, సీనియర్ నాయకులు వెంకటలక్ష్మారెడ్డి, అంజిరెడ్డి, రహీం, గంగన్న పాల్గొన్నారు.



గొర్రెగట్టు గ్రామంలో సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

పీహెచ్‌సీలో చోరీ

జోగిపేట: మండలంలోని తాలేల్మ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం రాత్రి చోరీ జరిగింది. సాయంత్రం ఆస్పత్రికి సిబ్బంది తాళం వేసి వెళ్లిన తర్వాత దుండగులు తలుపులు పగులగొట్టి లోనికి చొరబడ్డారు. కంప్యూటర్ మానిటర్‌తో పాటు ఇతర సామగ్రిని ఎత్తుకెళ్లారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సత్యనారాయణ పోలీసులకు ఫిర్యాదు చెసినట్లు తెలిపారు

పరిశోధనకు ప్రథమ బహుమతి

నర్సాపూర్: కేరళలో నిర్వహించిన కార్యక్రమంలో నర్సాపూర్ బీవీఆర్ఐటీ కాలేజీ సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు పొడి మామిడి ఆకులను ఉపయోగించి కుదించబడిన కలపపై ప్రయోగాత్మక అధ్యయాన్ని ప్రదర్శించారు. ఈ ప్రదర్శనకు ప్రథమ బహుమతి దక్కింది.

PUBLIC NOTICE

The General Public is hereby inform that Sri MADUPATHI SHIVAKUMAR SWAMY S/o MADUPATHI MALLAIAH SWAMY R/o:-19 PART,BRINDAVAN ENCLAVE, ZAHEERABAD, SANGAREDDY DIST. SHRIRAM FINNACE LTD. Zaheerabad Branch. Medak Dist. with a Requesting to advance of Loan by Mortgaging his Property.

DESCRIPTION AND LOCATION OF THE PROPERTY

All that the Residential open PLOT NO 7 (MARY GOLD BLOCK),Admeasuring 400 Sq.Yards SY NO 27/^D,Situated at HOTI K VIL, ZAHEERABAD MDL,SANGAREDDY DIST.and Bounded by North: PLOT NO 100 WIDE ROAD, South: PLOT NO 8 , East: 33 WIDE ROAD,West: PLOT NO 26 (JASMINE BLOCK). of my client if any person. /Institution if having objections, Claims interest disputed for the above, intended transaction he / she / they may contact the undersingh with document proof substantiating his / her / their objections claims details if disputes etc., within (3) days from the date of publication please take notice that if no objection claims are received within period prescribed above. My client will proceed with transaction as if there no III party claims objections disputed in respect of above said property and thereafter no claims objections disputes will be entertained.

Sd/- ARVIND KULKARNI, Advocate,
Off: 4-7-73/B/1,Ashoka Residency,
SANGAREDDY, SANGAREDDY Dist.
PH: 8498832643.

PUBLIC NOTICE

The General Public is hereby inform that Sri MD AYUB S/o MOHAMED AZAM R/o:-H NO .2-1-319,SUBASGANJ,ZAHEERABAD, SANGAREDDY DIST. SHRIRAM FINNACE LTD. Zaheerabad Branch. Medak Dist. with a Requesting to advance of Loan by Mortgaging his Property.

DESCRIPTION AND LOCATION OF THE PROPERTY

All that the Residential open PLOT NO 36,Admeasuring 144.22 Sq.Yards L P no 30/88,Situated at ALLIPUR VIL, ZAHEERABAD MDL,SANGAREDDY DIST.and Bounded by North: PLOT NO 37, South: 50 WIDE ROAD, East: NALA,West: 30 WIDE ROAD. of my client if any person. /Institution if having objections, Claims interest disputed for the above, intended transaction he / she / they may contact the undersingh with document proof substantiating his / her / their objections claims details if disputes etc., within (3) days from the date of publication please take notice that if no objection claims are received within period prescribed above. My client will proceed with transaction as if there no III party claims objections disputed in respect of above said property and thereafter no claims objections disputes will be entertained.

Sd/- ARVIND KULKARNI, Advocate,
Off: 4-7-73/B/1,Ashoka Residency,
SANGAREDDY, SANGAREDDY Dist.
PH: 8498832643.

PUBLIC NOTICE

The General Public is hereby inform that Sri SHAIK GOUSUDDIN S/o SHAIK MAHAMUD MIYA R/o:-H NO .5-2-302 SHANTHINAGAR,ZAHEERABAD, SANGAREDDY DIST SHRIRAM FINNACE LTD. Zaheerabad Branch. Medak Dist. with a Requesting to advance of Loan by Mortgaging his Property. (PROPARTY BELONGS TO SHABANA BEGUM W/O GOUSUDDIN)

DESCRIPTION AND LOCATION OF THE PROPERTY

All that the Residential open NO 1,Admeasuring 201 Sq.Yards sy no 41^G,Situated at EMNA COLONY ALLIPUR VIL, ZAHEERABAD MDL,SANGAREDDY DIST.and Bounded by North: PLOT NO 2, South: 25 WIDE ROAD , East: 20 WIDE ROAD, West: OTHERS LAND. of my client if any person. /Institution if having objections, Claims interest disputed for the above, intended transaction he / she / they may contact the undersingh with document proof substantiating his / her / their objections claims details if disputes etc., within (3) days from the date of publication please take notice that if no objection claims are received within period prescribed above. My client will proceed with transaction as if there no III party claims objections disputed in respect of above said property and thereafter no claims objections disputes will be entertained.

Sd/- ARVIND KULKARNI, Advocate,
Off: 4-7-73/B/1,Ashoka Residency,
SANGAREDDY, SANGAREDDY Dist.
PH: 8498832643.

ప్రభుత్వ మెడికల్ కాలేజీ

ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా సుధామాధురి



సంగారెడ్డి అర్బన్, ఫిబ్రవరి 28: సంగారెడ్డిలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా డి.సుధామాధురిని నియమిస్తూ మెడికల్ ఎడ్యుకేషన్ ఇన్‌చార్జి డైరెక్టర్ ఎన్.వాణి ఉత్తర్వులు జారీ చేశారు. మైక్రోబయోలజీ విభాగాధిపతిగా విధులు నిర్వహిస్తున్న ప్రొఫెసర్ సుధామాధురికి ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఇక్కడ ప్రిన్సిపాల్‌గా పనిచేసిన ఎన్.వాణిని మెడికల్ ఎడ్యుకేషన్ ఇన్‌చార్జి డైరెక్టర్‌గా ప్రభుత్వం నియమించింది. ఆమె స్థానంలో సుధామాధురి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సుధామాధురికి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ అనీల్‌కుమార్, ఆర్‌ఎంవోలు వీరాంజనేయులు, రవికుమార్ శుభాకాంక్షలు తెలిపారు.

సంగారెడ్డి ఆర్డీవో రవీందర్‌రెడ్డి బదిలీ

సంగారెడ్డి టౌన్, ఫిబ్రవరి 28: సంగారెడ్డి ఆర్డీవో రవీందర్‌రెడ్డి బదిలీ అయ్యారు. సంవత్సర కాలంగా ఇక్కడ పనిచేస్తున్న రవీందర్‌రెడ్డి జహీరాబాద్ నిమ్జ్‌కు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా బదిలీపై వెళ్లారు. జహీరాబాద్ నిమ్జ్‌లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా ఉన్న వసంతకుమారి సంగారెడ్డి ఆర్డీవోగా రానున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

మెదక్ ఆర్డీవోగా రమాదేవి

మెదక్: మెదక్ ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్ ఆదిలాబాద్‌కు బదిలీ అయ్యారు. భూపాలపల్లి డిప్యూటీ కలెక్టర్ రమాదేవిని మెదక్ ఆర్డీవోగా నియమిస్తూ తెలంగాణ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు.

ఖేడ్ ఆర్డీవోగా చక్రవర్తి

నారాయణఖేడ్: నారాయణఖేడ్ ఆర్డీవో నలవాల వెంకటేష్ హన్మకొండ డిప్యూటీ కలెక్టర్‌గా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కల్లూరులో విధులు నిర్వహిస్తున్న ఎస్.అశోకచక్రవర్తిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఎన్‌జీవో డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ

నారాయణఖేడ్, ఫిబ్రవరి 28: ఖేడ్ డివిజన్ ఎన్‌జీవో సంఘం డైరీ, క్యాలెండర్లను బుధవారం ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు చంద్రశ్రీనివాస్, మిస్కిన్, నారాయణ, పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో చదివి లక్ష్యాన్ని సాధించాలి

● **తహసీల్దార్ ఫర్హీన్ షేక్**

హత్నూర, ఫిబ్రవరి 28: విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని తన ఉన్నత లక్ష్యాలను సాధించాలని హత్నూర తహసీల్దార్ ఫర్హీన్ షేక్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన హత్నూరలోని అంబేడ్కర్ గురుకుల కళాశాల విద్యార్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించేందుకు క్రమశిక్షణతో చదువుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను సక్రమంగా నేర్చుకుని పరీక్షలు రాయాలని సూచించారు. ప్రతి విద్యార్థి తన లక్ష్యాలను సాధించుకోవడం కోసం క్రమశిక్షణతో పాటు విద్యపై దృష్టి పెట్టాలని అన్నారు. ప్రభుత్వం సైతం గురుకుల విద్యాలయాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టి, అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నదని చెప్పారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకట వివేకానంద, పీడీ గణపతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజల కోసమే శ్రీకాంతాచారి బలిదానం

● **నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, మాజీ ఎంపీ సురేష్ షెట్కార్**

నారాయణఖేడ్, ఫిబ్రవరి 28: తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసమే శ్రీకాంతాచారి ఆత్మబలిదానం చేసుకున్నాడని ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, జహీరాబాద్ మాజీ ఎంపీ సురేష్‌షెట్కార్ అన్నారు. బుధవారం నారాయణఖేడ్ బస్టాండ్ వద్ద విశ్వకర్మలు ఏర్పాటు చేసిన శ్రీకాంతాచారి విగ్రహాన్ని బీసీ కమిషన్ జాతీయ కమిటీ సభ్యుడు తల్లోజీ ఆచార్య, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప, శ్రీకాంతాచారి తల్లి కాసోజు శంకరమ్మతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాజీ ఎంపీ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ అమరుల సంక్షేమానికి ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం నాయకులు రాములుచారి, బాలోజీ, దశరత్, అశోక్, వీరన్న, విఠలాచారి, లక్ష్మీనరసింహచారి, కాశీనాథ్‌చారి, జైపాల్‌చారి, మాణిక్యం, గోపాల్ పాల్గొన్నారు.



శ్రీకాంతాచారి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

కాంగ్రెస్‌తోనే సుపరిపాలన

కాంగ్రెస్‌తోనే సుపరిపాలన సాధ్యమని ప్రజలు విశ్వసిస్తున్నారని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. ఖేడ్ మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అందులో భాగంగానే నారాయణఖేడ్ కౌన్సిలర్లంతా మార్పు కోరుకుని కాంగ్రెస్‌కు మద్దతు తెలిపారని చెప్పారు. ఇక నుంచి ప్రజాస్వామ్య పాలన కొనసాగిస్తామని ఎమ్మెల్యే చెప్పారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌స్వరూప్‌షెట్కార్, వైస్ చైర్మన్ దారం శంకర్‌గుప్తా, టీపీసీసీ సభ్యులు శ్రీనివాస్, మాజీ సర్పంచు అప్పారావుషెట్కార్, జిల్లా కాంగ్రెస్ నాయకులు సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ముంతాజ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు తాహేర్, సేవాలాల్ సంఘం రాష్ట్ర నాయకులు రమేష్‌చౌహాన్, మాజీ ఎంపీటీసీ పండరిరెడ్డి, కౌన్సిలర్లు వివేకానంద్, లక్ష్మీబాయి, ఫరానబేగం, సవితహన్మండ్లు, సంధ్యారాణిరామకృష్ణ, మాజీద్, రాజేష్ చౌహాన్, కవితవిఠల్, నర్సింలు, నాయకులు శంకర్ ముదిరాజ్, సాయిలుపటేల్, నాగం జీవన్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు. కాగా నమ్లీమేట్‌లో సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే సంజీవరెడ్డి ప్రారంభించారు.

జహీరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా..

● **ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు**

జహీరాబాద్, ఫిబ్రవరి 28: జహీరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు బాధ్యతగా కృషి చేస్తానని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు పేర్కొన్నారు. సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయానికి వచ్చిన పలువురితో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ హయాంలో ఎంతగానో అభివృద్ధి చేశామని, మరింత అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని నియోజకవర్గంలోని ప్రార్థనా మందిరాల వద్ద అభివృద్ధి పనులను చేపట్టాలని కోరుతూ మైనార్టీ నాయకులు ఎమ్మెల్యేకు వినతిపత్రాలను అందజేశారు.

అంబేడ్కర్ విగ్రహం వద్ద మరమ్మతులు చేపట్టాలి

జహీరాబాద్ పట్టణంలో గల అంబేడ్కర్ విగ్రహం వద్ద మరమ్మతులు చేపట్టాలని కోరుతూ సమతా సైనిక్‌దళ్ జిల్లా అధ్యక్షుడు రవికుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మాణిక్‌రావుకు వినతిపత్రాన్ని అందజేశారు. పనులను త్వరగా ప్రారంభించేలా కృషిచేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వినతిపత్రాన్ని అందజేసిన వారిలో నాయకులు సురేష్, నర్సింహులు, గోపాల్, ప్రేమ్, క్రిష్ణ, రవి తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యే మాణిక్‌రావుకు వినతిపత్రాన్ని అందజేస్తున్న సమతా సైనిక్ దళ్ నాయకులు

కాంగ్రెస్ కిసాన్ సెల్

జిల్లా ఉపాధ్యక్షుడిగా పెంటారెడ్డి

చేగుంట, ఫిబ్రవరి 28: కాంగ్రెస్ కిసాన్ సెల్ మెదక్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఉమ్మడి చేగుంట మండలం పోతాన్‌శెట్టిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పెంటారెడ్డిని నియమితులయ్యారు. కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డి బుధవారం నియామకపత్రాన్ని అందజేశారు. తన నియామకానికి సహకరించిన అన్వేష్‌రెడ్డికి, జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డికి, పీసీసీ ఉపాధ్యాక్షుడు పన్యాల శ్రావణ్‌కుమార్ రెడ్డికి పెంటారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను నెరవేరుస్తానని తెలిపారు.

గవర్నర్‌ను కలిసిన ఎమ్మెల్యే రోహిత్



గవర్నర్‌తో ఎమ్మెల్యే

మెదక్, ఫిబ్రవరి 28: ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ బుధవారం గవర్నర్ తమిళిసై సుందరరాజన్‌ను హైదరాబాద్‌లో రాజ్‌భవన్‌కు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలకు జవాబుదారీ తనంగా పనిచేయాలని సూచించారు. యువ ఎమ్మెల్యేగా మరింత చురుకుగా ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని అభిలాషించారు.

ఉద్యోగాల పేరిట కుచ్చుటోపీ

రామచంద్రాపురం, ఫిబ్రవరి 28: ఉద్యోగాలు ఇప్పిస్తామని మాయమాటలు చెప్పి కార్మికులకు కుచ్చుటోపీ పెట్టిన నిందితుడిని బుధవారం రామచంద్రాపురం పోలీసులు అరెస్టు చెసారు. సీఐ నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. సత్యసిల్ అనే వ్యక్తి నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తామని పలువురి వద్ద రూ.5.40 లక్షలు తీసుకుని మోసం చేశాడు. బాధితుడు విఠల్‌రెడ్డి ఫిర్యాదుతో నిందితుడిని అదుపులోకి తీసుకుని, విచారణ చేపట్టినట్లు సీఐ తెలిపారు.

విద్యార్థుల స్వయం పాలన

జహీరాబాద్/పుల్‌కల్/గుమ్మడిదల, ఫిబ్రవరి 28: జహీరాబాద్ పట్టణంలోని మాణిక్‌ప్రభు ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులు స్వయం స్వపరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. మండల కేంద్రమైన చౌటకూర్‌లోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గుమ్మడిదల మండలంలో అన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనూ విద్యార్థులు స్వయంపాలన దినోత్సవం జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు.

కాంగ్రెస్ నేతల సంబురాలు

రేగోడు, ఫిబ్రవరి 28: ఆరు గ్యారంటీ పథకాల్లో భాగంగా రూ.500కే గ్యాస్ సిలిండర్, 200యూనిట్ల ఉచిత విద్యుత్ హామీలను అమలు చేసిన సందర్భంగా బుధవారం రేగోడు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నాయకులు సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు దిగంబర్‌రావు, టీపీసీసీ మెంబర్ మున్నూరు కిషన్, జడ్పీటీసీ యాదగిరి, కో ఆప్షన్ మెంబర్ చోటుమియా, పీఏసీఎస్ డైరెక్టర్ శివాజీ పాటిల్, శంకరప్ప, వెంకట్‌రెడ్డి, దశరథ్, మాజీ సర్పంచ్ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.



జిన్నారం మండలం సోలక్‌పల్లిలో..



రేగోడులో కాంగ్రెస్ నాయకుల సంబురాలు

● జిన్నారం: సోలక్‌పల్లిలో ఎంపీపీ రవీందర్‌గౌడ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వడ్డె కృష్ణ, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. జిన్నారంలో ఎంపీటీసీ లావణ్యనరేష్, నాయకులు నరేందర్‌గౌడ్ సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.